నేటి దినపత్రిక
సూర్య
గురువారం
4 జనవరి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# మంగళగిరి చేనేత చీరలకు ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ అవార్డు

**ఢిల్లీలో అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

మంగళగిరి చేనేత చీరలు, ఫ్యాబ్రిక్స్ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రోడక్ట్ జాతీయ స్పెషల్ మెన్షన్ అవార్డును జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి న్యూఢిల్లీలో అందుకున్నారు. బుధ వారం మధ్యాహ్నం ప్రగతి మైదానంలో కేంద్రప్రభుత్వ కామర్స్, ఇండస్ట్రీయల్ మంత్రిత్వశాఖ నిర్వహించిన కార్య క్రమంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డా. ఎస్.జయ శంకర్, కేంద్ర ప్రభుత్వ కామర్స్, ఇండస్ట్రీస్, కన్సుమర్ ఎఫైర్స్, ఫుడ్, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, 3లో...



# జగన్ పాలనలోనే అభివృద్ధి



**ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే**

**పెన్షన్ పెంపుదల సభలో వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని**

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు ప్రతి నెల మొదటి తేదిన ఉదయమే చిరునవ్వుతో రూ.3000 నగదు ఇంటి ముంగిటకే అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమల్లో దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. బుధవారం శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3000 పెంపుదల వారోత్సవాలలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి విడదల రజని, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పెన్షన్ కానుక ను దశల వారీగా రూ.3000 వరకు పెంచటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు రెండు నెలల వరకు రూ.1000 పెన్షన్ ను రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల మందికి మాత్రమే అందించటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ రూ.2250 కి పెంచి నాలుగు సంవత్సరాల్లో రూ.3000 పెంచి 66.34 లక్షల మందికి పెన్షన్ ను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పెన్షన్లు కు కేవలం రూ.400 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ప్రస్తుతం ప్రభుత్వం నెలకు రూ.2000 కోట్లు ఖర్చు చేస్తున్నదంటే పేదల సంక్షేమం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉన్న చిత్తశుద్ధే దీనికి నిదర్శనం అన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా తూర్పు నియోజకవర్గంలో ప్రతినెల రూ.7.84 కోట్లు, పశ్చిమ నియోజకర్గంలో రూ. 6.98 కోట్లు పంపిణీ చేయటం జరుగుతుందని, జనవరి నుంచి నగరపాలక సంస్థ పరిధిలో అదనంగా 805 పెన్షన్లు మంజూరు చేయటం జరిగింద న్నారు. పేద ప్రజల జీవనప్రమాణాల పెంపుదలకు పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిండు మనస్సుతో అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా ఉండి ఆశీస్సులు అందించాలన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ పేదలంటే మక్కువ ఉన్న ముఖ్యమంత్రి 3లో...

# సామాజిక భద్రతకు మరింత భరోసా

- 2023, డిసెంబర్‌లో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 2,36,041 మందికి రూ. 65.53 కోట్ల లబ్ధి
- జిల్లాలో 2,02,720 మందికి పెన్షన్ పెంపు ద్వారా లబ్ధి
- 2024, జనవరిలో మరో 3,173 కొత్త పెన్షన్లు మంజూరు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**నేటి దినపత్రిక సూర్య, ఎన్టీఆర్ బ్యూరో**

ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా నిలుస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవ రత్నాలు కింద సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని ఈ క్రమంలోనే పెన్షన్ మొత్తాన్ని రూ. 3000కు పెంచడం ద్వారా వృద్ధులు, వితంతు వులు తదితరుల సామాజిక భద్రతకు మరింత భరోసా కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పెన్షన్ కానుకలో భాగంగా పెన్షన్ మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచి ఇచ్చే కార్యక్రమాన్ని బుధవారం కాకినాడలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు తదితరులతో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ డిల్లీరావు డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ, డిప్యూటీ మేయర్ 3లో...

# 12లోగా ఓటర్ల క్లైములు విచారించాలి: జెసి రాజకుమారి



**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

భారత ఎన్నికల కమిషన్ వారు తాజాగా విడుదల చేసిన రివైజ్డ్ షెడ్యూల్ మేరకు డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్స్, అబ్జెక్షన్లను జనవరి 12 లోపు సక్రమంగా విచారించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖర రావుతో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి డా.సేవా కుమార్, భారతీయ జనతా పార్టీ తరుపున, రాచుమల్లు భాస్కరరావు (జిల్లా జనరల్ సెక్రెటరీ) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగు దేశం పార్టీ తరుపున కంచర్ల శివ రామయ్య (కార్యలయ సెక్రటరీ ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్తోట జోసఫ్ కుమార్ ( రాష్ట్ర సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫారం6లో ఆరు దరఖాస్తులు, 6ఏ లో దరఖాస్తు పెండింగ్‌లు లేదు, ఫారం 7లో 481 దరఖాస్తులు, ఫారం 8లో 605 టెక్నికల్ అంశాలతో కూడిన దరఖాస్తులు పరిష్కరించాల్సి వుందన్నారు. సమగ్రంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి వీటిని నిర్ణీత గడువు లోపు సంపూర్తిగా 3లో...

# నాబార్డ్ క్రాఫ్ట్ మేళాతో చేతివృత్తులకు మరింతగా చేయూతనిస్తాం



**చేనేత, హస్తకళలకు మార్కెటింగ్ అవకాశాలు మెరుగు**

**శిక్షణతో చేనేత, హస్త కళాకారులకు సుస్థిర జీవనోపాధికి అవకాశాలు**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి శాఖ) కె.సునీత**

**నేటి దినపత్రిక సూర్య, ఎన్టీఆర్ బ్యూరో**

చేతివృత్తులకు, హస్తకళలకు చేయూతను అందించేందుకు నాబార్డు కృషి చేస్తోందని చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు సుస్థిర జీవనోపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి శాఖ) కె.సునీత అన్నారు. నాబార్డు ఏపీ ప్రాంతీయ కార్యాలయం 3లో...

## ముగ్గురమ్మల జాతరలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



జి కొండూరు మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని దొనబండలో గ్రామంలో ముగ్గురమ్మల దేవస్థానంలో జాతర కార్యక్రమం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ జాతరలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ముగ్గురమ్మలు మారియమ్మ, సత్తెమ్మ, కాళియమ్మలను దర్శించుకున్నారు. అమ్మ వార్లకు పూజలు చేశారు. జాతీయ రహదారి నుంచి కనకతప్పెట్ల మేళతాళా లతో ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవార్ల చల్లని దీవెనలతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూటికి నురు శాతం అక్షరాస్యత సాధించాలి



గన్నవరం, మేజర్ న్యూస్ : గన్నవరం రాయినగర్ లో బుధవారం జరిగిన సావిత్రి బాయి పూలే 193 వ జయంతి సందర్భంగా గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజా బెత్ రాణి మొదటిగా నివాళులు అర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజం అభివృద్ధి అసమానతలతో కూడుకొని ఉందని దేశ సంపద కార్పొరేట్ల చేతులలోకి వెళు తుందని కులవ్యవస్థ నానాటికీ పెరుగుతుందని దళిత, గిరిజనులపై దుర్మార్గమైన దారుణమైన కులదురంకార దాడులు జరుగుతూనే ఉన్నాయి అని అన్నారు. చదువులు వలనే సమాజ అభివృద్ధి ఉంటుంది అన్న పూలే భార్య సావిత్రమ్మ కు చదువు నేర్పించి మొదట ఉపాధ్యాయులుగా స్కూలు ప్రారంభించి మహిళలు బాలికలకు చెప్పారన్నారు . ఆ సమయంలో మనువాద భావజాలం తో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు . ఆమె జయంతి రోజున బాలికా అక్షరాస్యత దినోత్సవం గా జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టం చెయ్యాలన్నారు.చదువు ద్వారానే ఆర్థిక అసమానతలు పోతాయి అని అన్నారు. కులవివక్ష తగ్గాటనికి అవకసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మహిళ సంఘం నాయకురాలు ఈదా సుజాత, ఈదా పద్మ, కునపరెడ్డిరజినీ, నేతల మేరిమ్మా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులు జగన్ నియంతృత్వానికి నిదర్శనం



నందిగామా, డిసెంబర్ 3, మేజర్ న్యూస్: పట్టణం లోని సీఎం రోడ్డు పోలీస్ స్టేషన్ నందు అంగన్వాడీ మహిళల అక్రమ అరెస్టు ను పట్టణ తెదేపా కౌన్సి లర్లు, తెదేపా నేతలతో కలిసిమాజీ శాసనసభ్యు లు తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 15రోజులుగా తమ న్యాయబద్ధమైన డిమాండ్లపై పోరాడుతున్న అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై వైకాపా ప్రభుత్వం కొంచెం కూడా శ్రద్ధ పెట్టలేదు.వేతనాలు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత వంటి పలు అంశాలను కోరుకున్న అంగన్వాడీలపై కర్కశత్వాన్ని ప్రదర్శించడం దుర్మార్గం. అన్నారు.హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీల పై జగన్ రెడ్డి ఉక్కుపాదం మోపడం నిరంకుశత్వమే అన్నారు. విజయవాడ ధర్నాచౌక్ లో నిరసన తెలిపేందుకు ఏర్పాటు చేసుకున్న శిబిరాన్ని అడ్డగోలుగా పీకేసి, అంగన్వాడీల ను అక్రమంగా ఈడ్చుకుంటూ బస్సుల్లో పడేసి అరెస్టు చేయడం జగన్ నియంతృత్వానికి నిదర్శనం అన్నారు.అంగన్వాడీ మహిళల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జగన్ రెడ్డికి గుడివాడలోని బూతుల నానికి ఈ సారి శంకరగిరి మాన్యలే



గుడివాడ, మేజర్ న్యూస్: రాష్ట్రంలో జగన్మోహ నరెడ్డికి గుడివాడలోని బూతుల ఎమ్మెల్యే కొడాలి నానికి వచ్చేఎన్నికల్లో శంకరగిరి మాన్యలే గతని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము జ్యోస్యం చెప్పారు. గుడ్లవల్లేరు మండలం చంద్రాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు బుధవారం నిర్వహించారు. పాల్గొన్న గుడివాడ టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఎన్నికల్లో తప్ప కనిపించని ఎమ్మెల్యే కొడాలి నానిని గుడివాడ ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. జగన్ రెడ్డి పన్నుల దోపిడీపై, ప్రజలు చైతన్యవంతులయ్యారని వచ్చే ఎన్నికల్లో వైసీపీని మట్టి కరిపించడం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంక టేశ్వరరావు మాట్లాడుతూ జగన్ అరాచక పాలనకు ప్రజలు విసుకు చెంది తెలుగుదేశం పార్టీకి గ్రామాలల్లో ప్రజలు బ్రాహ్మ రథం పడుతు న్నారన్నారు. టీడీపీ, జనసేన శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీచేసి టీడీపీని గెలిపించాలని కోరారు. బాబు వస్తే అమలుచేసే పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి, కొసరాజు బాపయ్య చౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, జనసేన జిల్లా కార్యదర్శి జగన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు బాబురావు, సెక్రటరీ జంగం మోహనరావు, కొండాలమ్మ గుడి మాజీ చైర్మన్ బెల్లంకొండ ఏడుకొండలు, మండల మహిళా అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి, అడుసుమిల్లి రామ్మోహన్ రావు, నియోజకవర్గ పార్టీ కార్యదర్శి ముళ్ళపూడి రమేష్ చౌదరి, అడుసుమిల్లి సీతారాం ప్రసాద్, ఎరికిపాటి శ్రీనివాసరావు, పిల్లి నాగేంద్రబాబు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నయా పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఖర్చుతో మెరుగైన చికిత్సలు - జోగి రమేష్



పెడన ,మేజర్ న్యూస్ : సరైన వైద్య సేవల కోసం గతంలో గతంలో ఊరూర తిరిగేవారమని, ఇప్పుడు నయా పైసా ఖర్చు లేకుండా మెరుగైన చికిత్సలు ప్రభుత్వ ఖర్చుతో చేస్తామంటూ డాక్టర్లే ఇళ్ల వద్దకు వస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉదయం 11 గంటలకు పెడన పట్టణంలో 3వ సచివాలయ పరిధిలో వినాయకుడి గుడి వద్దనున్న కర్ణభక్త కళ్యాణ మండపంలో 7, 8, 9, వార్డులలో 128 మంది ప్రజలు వివిధ రకాల వైద్య సేవలు పొందేందుకు రిజిస్టర్ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, 'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో దశ ప్రారంభం పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం చేపట్టిందన్నారు. గతేడాది నవంబర్లో 'జగనన్న ఆరోగ్య సురక్ష' మొదటి విడతను చేపట్టిన ప్రభుత్వం నిన్నటి నుంచి. ( జనవరి 2) రెండో విడతను ప్రారంభించిందన్నారు. రెండో దశ 6 నెలల పాటు నిర్వహించనున్నారన్నారు. ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా 13,945 ఆరోగ్య శిబిరాల ను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. గత ఏడాది అక్టోబర్ నెల తొలిదశలో 12,423 ఆరోగ్య శిబిరాల్ని నిర్వహించారన్నారు. తద్వారా 1,64,982 మంది పేషెంట్లకు వైద్య సేవలను అందించారని తెలిపారు. నాణ్యమైన ఆరోగ్య సేవలను ఉచితంగా అందించే విషయంలో ఏ ఒక్క గ్రామాన్ని కూడా వదిలిపెట్టొద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యారోగ్య శాఖను ఆదేశించారన్నారు. మొదటి విడత 50 రోజుల్లో పూర్తి కాబడిందని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు జగన్ ప్రభుత్వం శాఖ విశేష కృషి చేస్తోందన్నారు. కృష్ణాజిల్లాలో 641 గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు కొనసాగు తాయి అన్నారు. 14 రకాల జబ్బులకు వైద్యం లభిస్తుందని 105 రకాల మెరుగైన మందు ప్రజలకు ఉచితంగా అందించను న్నట్లు మంత్రి జోగి రమేష్ తెలిపారు. అనారోగ్యం పాలై ఇంటి నుండి కదలలేని పరిస్థితుల్లో ఉన్న రోగులకు సైతం పోస్టల్ శాఖ ద్వారా మందులను ఉచితంగా ఇంటికి ప్రభుత్వం పంపనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మంత్రి జోగి రమేష్ పలువురికి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కటకము నాగకుమారి , వైస్ చైర్మన్లు మహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, జిల్లా వైద్య శాఖ అధికారిణి జీ. గీతాబాయి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ సతీష్, 6 వ వార్డు కౌన్సిలర్ బాబులాల్, 8 వ వార్డ్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు : ఎంపీ కేశినేని శ్రీనివాస్



విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :విజయవాడ అభివృద్ధి పై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్( నాని ) తెలిపారు. బెంజిసర్కిల్ సర్వీస్ రోడ్డు పనులను బుధవారం పరిశీలించిన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ విజయవాడ ప్రజల చిరకాల వాంఛ,బెంజి సర్కిల్ ఫ్లైఓవర్, నేను ఎంపీగా ఎన్నికయ్యే నాటికి 81 మీటర్లుగా మంజూరైన ఫ్లైఓవర్ ను చంద్రబాబు సూచనతో , కేంద్రప్ర భుత్వంతో మాట్లాడి 850 మీటర్లకు పెంచి, నిధులు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు.సర్వీస్ రోడ్డు విస్తరించి, నిర్మాణం చేయడానికి,రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదుని, నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే భూమి సమకూర్చవ లసినప్పటికి,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఒప్పించి 60 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని , పడమర వైపు రోడ్డుకు రూ 15 కోట్లు ఇచ్చేలా ఒప్పించడం జరిగిందని తెలిపారు సర్వీస్ రోడ్డు కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి,33 అడుగుల రోడ్డుగా విస్తరించడం జరుగు తుందని అన్నారు విజయవాడలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, బెంజిసర్కిల్, కనకదుర్గ ఫ్లైఓవర్, విజయవాడ, మచిలీపట్నం రోడ్డు విస్తరణ, కృష్ణానది రిటైనింగ్ వాల్ ఇలా ప్రతి అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని,ఇప్పుడు జరిగేవని నాటి పనులకు కొనసాగింపు మాత్రమేనని, విజయవాడ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 50కోట్లు కూడా మంజూరు చేయలేదని,ఈ ప్రాంత అభివృద్ధి పై జగన్ సర్కారుకు చిత్తశుద్ధి లేదని, ఈ విషయం ప్రజలందరూ గమనించాలని కోరారు.రాబోయే ఎన్నికలతో విజయవాడకు మంచి రోజులు వస్తా యని, టిడిపి విజయంతో మరలా విజయవాడ అభివృద్ధి పనులు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు యలమంచిలి గౌరంగబాబు , కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు , దేవినేని అపర్ణ , త్రివిక్రమ్, ఎం కిషోర్, నర్రా కిషోర్, చెరుకూరి సంభయ్య, కోనేరు రాజేష్ , పేరపు ఈశ్వర్, దేవరపల్లి ఆంజనేయులు, సయ్యద్ యూనిస్ తదితర నాయకులు పాల్గొన్నారు

## నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పరిశీలన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



జి కొండూరు మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణంలోని ఎస్సీ ఏరియాలో రూ.75లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం పరిశీలించారుదీని నిర్మాణానికి రూ.50 లక్షలు రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ నిధుల నుంచి మంజూరయ్యాయి. మరో రూ.25 లక్షలు డి.ఎం.ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను మంజూరు చేయించి ఎస్సీ ఏరియాలోని ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృతకృత్యులయ్యారు తాజాగా నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారు మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలోనే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశ చరిత్రలో ఎప్పుడు, ఎక్కడ, ఎవరు అమలు చేయలేదన్నా రు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వైఎస్సార్ పెన్షన్ కానుకను అందిస్తూ రూ.3000 పెన్షన్ ను పెంచటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేయటం జరిగిందని, కోట్ల రూపాయలు దీని కోసం ఖర్చు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, ఇళ్ళు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించి, ఇళ్ళు నిర్మించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు.

జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కడుపులో ఉన్న బిడ్డ నుంచి వృద్ధాప్యంలో ఉన్న వారి వరకు అవసరమైన అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారన్నారు. వ్యక్తులను, కుటుంబాలను, అన్ని సామాజిక వర్గాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాల లబ్ధిని అందించటం జరుగుతుందన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 60,436 మందికి లబ్ధిదారులకు ప్రతి నెల రూ.18.23 కోట్లు అందించటం జరుగుతుందన్నారు.

మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో సామాజిక భద్రత పెన్షన్ దారుల ఇబ్బందులను స్వయంగా గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి




వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు పెన్షన్ ను దశల వారీగా రూ.3000 పెంచటం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయలేదని, లబ్ధిని సైతం సక్రమంగా పంపిణీ చేయలేదని, ఆ దిశగా కనీసం ఆలోచన చేయలేదన్నారు.

కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ వైఎస్సార్ పెన్షన్ కానుకతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని అందించటానికి సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సాద్యం అవుతుందన్నారు. సంక్షేమ పదకాలకు అర్హత ఉన్న వారిని గుర్తించటంలో సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ భాగస్వామ్యం తప్పనిసరి అన్నారు.

తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ రాష్టంలో పేదరికాన్ని ప్రాలదోలాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, పెన్షన్ ను రూ. 3000 కి పెంచటం ఆనందంగా ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్యా, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధన్యత ఇస్తు విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలన్నారు.

కాకినాడలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ రూ.3000 పెంపుదలను లాంఛనంగా ప్రారంభించి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని సభలో లబ్ధిదారులతో కలసి మంత్రి విడదల రజని, జడ్పీ చైర్‌పర్సన్ హెన్రీక్రిస్టీనా, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా వీక్షించారు. అనంతరం పెన్షన్ పెంపుదల పోస్టర్లను ఆవిష్కరించి, పెంపుదల చేసిన పెన్షన్ 3,000 ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, వైసీపీ నాయకులు నూరి ఫాతిమా, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# తొలగించిన పెన్షన్ల లెక్క తేలుస్తాం

**బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీలో గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మొహమ్మద్ నసీర్**

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో**

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా 15వ డివిజన్ ఐపిడి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను గురించి గుంటూరు తూర్పు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మొహమ్మద్ నసీర్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ 2019 ఎలక్షన్లకు ముందు అవ్వ తాతలకు 3000 పెన్షన్ అంటూ దొంగ మాటలు చెప్పిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక 2000 ఉన్న పెన్షన్‌ని సంవత్సరానికి 250 పెంచి సంవత్సరానికి 9000 వారికి అందకుండా ఆ డబ్బులు దోపిడీ చేశాడని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురే శ్రీనివాస్‌రావు, పుట్టగంటి వెంకటేశ్వరావు, మల్లెంపూడి శ్రీనివాస్, ఈర్ల గురవయ్య, పొందూరు నాగేశ్వేరావు, కోట చంద్రచారి, కృష్ణమూర్తి, మురళీకృష్ణ, సిహెచ్.కోటేశ్వరరావు, పాటిబండ్ల శ్రీనివాస్ రావు, ఈదర శ్రీనివాస్‌రావు, దొడ్డి నాగరాజు, ఆంజనేయ ప్రసాద్, శ్రీను నాయక్, జనసేన నాయకులు రాటం శెట్టి మహేష్, గణప శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 12లోగా ఓటర్ల క్లైములు విచారించాలి: జెసి

**మొదటి పేజీ తరువాయి** పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. తాజాగా భారత ఎన్నికల కమిషన్ వారు నిర్దేశించిన మేరకు జనవరి 22వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ చేయవలసి వుందని తెలిపారు. ఓటర్ల అవగాహన కొరకు జిల్లాలోని 7 నియోజకవర్గ కేంద్రాల్లో 7 ఈవిఎం డెమానుస్ట్రేషన్ ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో కూడా ఈవిఎం డెమానుస్ట్రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే మరింత విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు 7 ఈవిఎం మొబైల్ డెమానుస్ట్రేషన్ వాహనా లను ఏర్పాటు చేసి ప్రతి రోజు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కార్యక్రమం విజయ వంతం అయ్యేందుకు సహకరించాలని జెసి కోరారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీషా పాల్గొన్నారు.

# సామాజిక భద్రతకు మరింత భరోసా

**మొదటి పేజీ తరువాయి** అవుతు శైలజారెడ్డి, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ టి.చంద్రశేఖర్ తదితరులతో కలసి లబ్ధిదారులకు పెన్షన్ పెంపు మెగా చెక్ అందజేశారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచి, లబ్ధిదారులకు అందించే కార్యక్రమం జనవరి 1 నుంచి 8 వతేదీ వరకు పండగ వాతావరణంలో జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 2023, డిసెంబర్‌లో ఎన్‌టీఆర్ జిల్లాలో వృద్ధాప్య, వితంతు, నేత కార్మికులు, మత్స్యకార, డప్పు కళాకారులు తదితర 17 కేటగిరీల్లో 2,36,041 మందికి రూ. 65.54 కోట్లు అందించడం జరిగిందని జనవరి 1 నుంచి వృద్ధాప్య, వితంతు, నేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు తదితర ఏడు కేటగిరీలకు చెందిన 2,02,720 మందికి రూ. 3 వేలకు పెంపు వర్తిస్తుందని వివరించారు. ఈ పెంపు ద్వారా రూ. 5.06 కోట్ల మేర అదనపు లబ్ధి జరగనుందన్నారు.

### 2019 నుంచి మంజూరు చేసిన కొత్త పెన్షన్లు 57,378

జిల్లాలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 2019, జూన్ నుంచి ఇప్పటి వరకు చూస్తే మొత్తం 57,378 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని వీటి ద్వారా రూ. 45.94 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. 2024, జనవరిలో 3,173 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని.. వీటిద్వారా లబ్ధిదారులకు రూ. 95.19 లక్షల మేర లబ్ధి జరగనుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగ, డయాలసిస్, కళాకారులు, డప్పు కళాకారులు తదితర పెన్షన్లకు సంబంధించి 33,321 మందికి రూ. 9.78 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో విప్లవాత్మకంగా వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం అమలవుతోందని.. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం అందుతోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలు, వాలంటీర్ వ్యవస్థలు ఈ బృహత్ కార్యక్రమాన్ని సజావుగా అమలుచేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ పెన్షన్ మొత్తం వృద్ధులు, వితంతువులు, నేత కార్మికులు, మత్స్యకారులు తదితరులు సమాజంలో గౌరవంగా బతికేందుకు ఉపయోగపడుతోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తోందని.. ఎవరైనా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే చాలు త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తిచేసి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

### లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ

ఈ పెన్షన్ పెంపుతో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని 100 శాతం అమలు చేశాను.. ప్రతి నెలా పెన్షన్లు అందుకుంటున్నవారి సంఖ్య దాదాపు 66 లక్షలు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరి కాకుండా ప్రతి నెలా 1వ తేదీన.. అది ఆదివారమైనా.. మరే ఇతర సెలవు రోజైనా కూడా సూర్యోదయంతోనే మీ ఇంటి తలుపు తట్టి గుడ్ మార్నింగ్ చెపుతూ మన వాలంటీర్లు మీకు పెన్షన్ అందిస్తున్నారు. పెన్షన్ కోసం పడిగాపులు పడి, ఎక్కడో ఉన్న కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. దేశంలో రూ. 3000 పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది మన రాష్ట్రమంటూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రాసిన లేఖలను కలెక్టర్ డిల్లీరావు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

# మంగళగిరి చేనేత చీరలకు ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ అవార్డు

**మొదటి పేజీ తరువాయి** టెక్స్‌టైల్స్ మంత్రి పియూష్ గోయల్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి స్పెషల్ మెన్షన్ అవార్డును అందుకున్నారు. ఆత్మనిర్భర భారత్ లో బాగంగా పరిశ్రమలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో జిల్లాలలో పరిశ్రమలు ప్రోత్సహించటానికి కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రొడక్ట్ జాతీయ అవార్డులను ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 580 జిల్లాలు అవార్డులకు ఎంట్రీలు దాఖలు చేయగా ప్రాథమిక స్థాయిలో 60 జిల్లాలను ఎంపిక చేశారు. వీటిలో తుది జాబితాలో టాప్ 10 జిల్లాలను ఎంపిక చేయగా గుంటూరు జిల్లా మంగళగిరి చేనేత చీరలు, ఫ్యాబ్రిక్స్ ఉత్పత్తులకు స్థానం దక్కింది.

# నాబార్డ్ క్రాఫ్ట్ మేళాతో చేతివృత్తులకు మరింతగా చేయూతనిస్తాం

**మొదటి పేజీ తరువాయి** ఆధ్వర్యంలో పటమట, మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హస్తకళలు, చేనేత, మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ మేళాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి శాఖ) కె.సునీత.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ ఏవో బషీర్, ఏపీ నాబార్డ్ సీజీఎం ఎం.ఆర్.గోపాల్ తదితరులతో కలిసి ప్రారంభించారు. స్టాళ్లను పరిశీలించి ఉత్పత్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.సునీత మాట్లాడుతూ సంప్రదాయ హస్తకళలు, చేనేతను ప్రోత్సహించేందుకు నాబార్డ్ కృషి చేస్తుండటం అభినందనీయమని ఇలాంటి క్రాఫ్ట్ మేళాలతో చేనేత, హస్తకళాకారుల జీవనోపాధి అవకాశాలు విస్తృతం అవుతాయని తెలిపారు. వారసత్వ సంపదను మన ముందు తరాలకు అందించేందుకు, అవగాహన కల్పించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేసేందుకు ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర 13 రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు, చేతి వృత్తిదారులు తమ ఉత్పత్తులతో స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 69 స్టాళ్లతో పాటు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ పై అవగాహన కల్పించేందుకు.. ఆర్థిక సాక్షరత పొందించేందుకు బ్యాంకులతో మరో రెండు స్టాళ్ళు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్టాళ్ల ద్వారా హస్తకళాకారులు, చేతి వృత్తిదారులకు డిజిటల్ లావాదేవీల పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

### అభిరుచులకనుగుణంగా ఉత్పత్తులు ఉండాలి: నాబార్డ్ సీజీఎం

నాబార్డు ఏపీ చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ 6వ నాబార్డ్ క్రాఫ్ట్ మేళా జనవరి 3 నుంచి 12వ తేదీ వరకు జరుగుతుందని.. వెంకటగిరి, మంగళగిరి, పోచంపల్లి తదితర ప్రాంతాలకు చెందిన చేనేత ఉత్పత్తులతో పాటు కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, పర్యావరణహిత ఉత్పత్తులు, తోలుబొమ్మలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు తదితర స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేనేత, హస్తకళాకారులు వినియోదారుల అవసరాలను, అభిరుచులను గుర్తించి వాటికనుగుణంగా తమ ఉత్పత్తులకు మెరుగులు దిద్దాలని.. విలువ జోడింపు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. అదేవిధంగా విశాఖపట్నంలోని సీఎంఆర్ సెంట్రల్ మాల్ లో నాబార్డు సహకారంతో నిర్వహిస్తున్న స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమంపైనా ఎం.ఆర్.గోపాల్ అవగాహన కల్పించారు. భవిష్యత్తులోనూ ఇదేవిధంగా చేనేత, హస్తకళలకు నాబార్డ్ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాబార్డు జనరల్ మేనేజర్ డాక్టర్ కె.వి.ఎస్. ప్రసాద్, డీజీఎం ఎమ్మెస్సార్ చంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లపై మాట తప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రి




నందిగామ, జనవరి 3, మేజర్ న్యూస్: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మండల పార్టీ నాయకుల తో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి కలిసి పెన్షన్ పంపిణీ విమర్శించారు. పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై ఎల్లకాలం రాజకీయాలు నడపలేరని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రహించాలని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరాస్వామి హితవుపలికారు. ఒక్కో పెంక్షన్ కి రూ 30000 ఎగనామం పెట్టారని,ఇప్పుడు పెన్షన్ దారులకు పంపుతున్న లేఖలో కూడా అవే పచ్చి అబద్ధాలు చెబుతున్నారని వీరాస్వామిన్ ఘాటుగా విమర్శించారు. చరిత్రలో తొలిసారిగా కిడ్నీ, తలస్మియా, వ్యాధి బాధితులకు పెన్షన్ మంజూరు చేసింది చంద్రబాబు నాయుడు ని, గిరిజనులకు,కల్లుగీత కార్మికులకు,డబ్బు కళాకారులకు, మత్స్యకారులు, చెప్పులు కుట్టే వారికి, మరియు ట్రాన్స్ జెండర్ లకు కూడా చంద్రబాబు నాయుడు గారు పెన్షన్ మంజూరు చేస్తే, జగన్మోహన్ రెడ్డి రద్దు చేయడం వాస్తవం కాదా అధికారంలోకి రావడానికి అబద్ధాలు నమ్ముకున్నారు. అధికారులకు వచ్చాక కూడా అవే అబద్ధాలు వల్లిస్తున్నారు జగన్ రెడ్డి చెప్పే అబద్దాలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరనిఈ విషయాన్ని గుర్తుంచుకోవాలనివీరాస్వామిన్ హితవు పలికారు. ఈ యొక్క సమావేశంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు( బుజ్జి) నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఉమ్మనేని విక్రమ మరియు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎక్కువ మందికి ఎక్కువ మొత్తంలో పించన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్



జి కొండూరు మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, సామాజిక భద్రతా పింఛను సొమ్ము పెంపుతో అవ్వాతాతలు, వితంతువుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈనెల నుంచి ప్రభుత్వం రూ.3 వేలు అందజేస్తుండటంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయింది. నేరుగా వారికి పంపిణీ చేస్తుండటంతో తామంతా సీఎం జగనన్నకు రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మైలవరం మండలంలో 9947 మంది వివిధ రకాల పింఛన్ల లబ్ధిదారులకు ప్రతినెలా రూ2,98,41,000లు కోట్లు లబ్ది చేకూరనుందిదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎక్కువ మందికి ఎక్కువ మొత్తంలో పింఛను సొమ్ము పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఇదొక చరిత్ర అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛను సొమ్ము పంపిణీని మైలవరం మండలానికి సంబంధించి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మైలవరం పట్టణంలోని ఎస్.వి కళ్యాణమండపంలో బుధవారం ప్రారంభించారు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సామాజిక పింఛన్లు అవ్వాతాతల ఆర్థిక అవసరాలకుఎంతోఉపయోగపడుతున్నాయన్నారు. అప్పటి ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్రెడ్డి తన పాదయాత్రలో వారి కష్టాలను స్వయంగా చూశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నుంచి ఇప్పటి వరకు పింఛన్లు పెంచుకుంటూ హామీని నిలబెట్టుకున్నారని చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ వ్యవస్థ నెలకొల్పి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ సొమ్ము అందిండం చారిత్రాత్మకమన్నారు. గడపవద్దకే నేరుగా పథకాలుఎన్నడూలేని విధంగా ఎంతో పారదర్శకంగా పింఛన్లు ఇస్తున్న ఏకైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. పక్క రాష్ట్రాల్లో పింఛన్, ఇతర పథకాల కోసం ప్రజలు రోడ్లపైకి వచ్చి క్యూ కడుతున్న సందర్భాలు ఉన్నాయని, ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదన్నారు. నేరుగా గడప వద్దకే పథకాలు అందుతున్నాయన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే ఏపీ ఆదర్శం - వసంత కృష్ణ ప్రసాద్



జి కొండూరు మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ,పేదలకు సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఏపీ ఆదర్శంగా మారిందని, సీఎం జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి కులం, మతం, ప్రాంతం, వర్గం చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, సామాజిక భద్రతా పింఛన్ల పెంపుదల చారిత్రాత్మక నిర్ణయమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ జనవరి మాసం రూ.3,000లకు పెంచిన సామాజిక భద్రతా పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్ర సాద్ గారు బుధవారం లబ్ధిదారులకు అంద జేశారు. కొండపల్లిలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. పెంచిన పింఛన్ల సొమ్ము అందజేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే వసం తకు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారుప్రతి నెలా రూ.1.87 కోట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 6,264 మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతినెలా రూ.1,87,92, 000ల సొమ్ము నేరుగా వాలంటీర్ల ద్వారా ఇళ్లకు తీసుకెళ్లి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 66.34 లక్షల మందికి పెన్షన్ల కోసం దాదాపుగా నెలకు రూ.2వేల కోట్లను చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. పెన్షన్లను క్రమానుగుణం గా రూ. 3000 వరకూ పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగనన్న ప్రభుత్వం మరింత పెంచి ఇస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుకలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు - ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ



జి కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం నియోజకవర్గం, జి.కొండూరు మండలం, వెల్లటూరు గ్రామములోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్యాబ్స్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణి చెయ్యడం జరిగిందిఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూవిద్య తోనే విద్యరులకు బంగారు భవిష్యత్తు ఉంటుంది, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవి,ప్రయోజకులు అవ్వాలని,మీ కుటుంబానికి అండగా ఉండాలని, పేద విద్యార్థులు చదువుకోవాలని గొప్ప ఉద్దేశ్యంతో మన ముఖ్య మంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి మీరు చక్కగా చదువుకోవాలని ఉద్దేశ్యంతో ఉచితంగా యూనిఫామ్, బ్యాగ్, షూ, బెల్ట్, భోజనం, బడికి వెళ్తున్న విద్యార్థి తల్లి ఖాతాల్లో అమ్మఒడి ద్వారా 15,000 రూపాయలు సహాయం, విద్యార్థులకు మెరుగైన విద్య అందిచడం కోసం ట్యాబ్స్ కూడా అందిస్తున్నారు, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మువ్వల కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ వేల్పూరి మరియన్న మాజీ ఏఎంసి చైర్మన్ మాదు ఆంజనేయులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు అభిదేగ్నో ఏఎం సి, డైరెక్టర్ మారసి కోటయ్య ,నాగయ్య, యేసు, సంజీవరవు, కరుణాకర్, నోవా, నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ పెన్షన్ కానుక" లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేత



నందిగామ, జనవరి 3, మేజర్ న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "వైయస్సార్ పెన్షన్ కానుక పెంపు" కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పెంచిన పెన్షన్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ రూ.3 వేలు చేసి ఇచ్చిన మాటను నూరు శాతం అమలు చేసిన ఘనత ఒక జగనన్నకే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్ ఇవ్వటం లేదన్నారు. ఎక్కువ సంఖ్యలో పెన్షన్లు - ఎక్కువ మొత్తంలోనూ పెన్షన్ ఇస్తున్న జగనన్న ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది అని చెప్పారు. సీఎం జగనన్న పేదల సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. గతంలో పెన్షన్లు కావాలంటే టిడిపి నాయకుల ఇళ్ల చుట్టూ, కార్యాలయాలు చుట్టూ రోజుల తరబడి తిరిగినా కనికరించే వారు కాదని నెలల తరబడి చెప్పులు అరిగేలా తిప్పేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ఇంటి గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని.. ప్రతి నెల ఒకటో తారీకునే వాలంటీర్ చిరునవ్వుతో గుడ్ మార్నింగ్ చెప్పి మరి.. పెన్షన్ ను అవ్వ తాతలకు, లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. నందిగామ నియోజకవర్గంలోని 4 మండలాల్లో వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా 39,110 మందికి ప్రతినెల రూ.3 వేల లబ్ధి కలుగుతుందన్నారు. నందిగామ పట్టణంలో 4486 మంది, నందిగామ రూరల్ లో 4795 మంది, చందర్లపాడు మండలంలో 10,314 మంది, కంచికచర్ల మండలంలో 10,628 మంది, వీరులపాడు మండలంలో 8876 లబ్ధిదారులకు పెన్షన్ లు అందిస్తున్నామని.. అంతేకాకుండా నూతనంగా నియోజకవర్గ వ్యాప్తంగా 639 మందికి పెన్షన్లు మంజూరయాయ్యని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఎంపిపి, ఏఈ, మున్సిపల్ వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బేకరీ యజమానికి పర్యావరణ పరిరక్షణ కమిటీ సత్కారం




నందిగామ, జనవరి 3, మేజర్ న్యూస్:పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్ లో గల బాలాజీ బేకరీ యజమాని పొన్నకంటి గోపాల కృష్ణ ను పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ గోపాలకృష్ణ తనకు గల గాంధీ సెంటర్ రైతు పేట వారి రెండు బేకరీ లలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్లాస్టిక్ కవర్లను నిషేదించి వాటికి బదులు పూర్తిగా పేపర్ కవర్లను మాత్రమే కస్టమర్లకు పంపిణీ చేస్తున్న సందర్భంగా చిరు సత్కారం చేయటం జరిగిందని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా రంగాల వారు కూడా ప్లాస్టిక్ కవర్లకు బదులుగా క్లాత్ కవర్లను ఉపయోగించాలని అదేవిధంగా ఇలా పేపర్ కవర్లను కస్టమర్లకు ఇచ్చే వారికి కూడా ఇలా సత్కరించడానికి సిద్దంగా ఉన్నామని రామిరెడ్డి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బతి నరేంద్ర, తొర్లికొండ సీతారామయ్య, సీతారామ య్య పాల్గొన్నారు.

# మీడియా ను నెట్టిన ఎస్ ఐ...ఖండించిన జర్నలిస్టు సంఘాలు



నందిగామ, జనవరి 3, మేజర్ న్యూస్: కలెక్టరేట్ ముట్టడి కి వెళ్లుచున్న అంగన్వాడీ వర్కర్స్ ను బుధవారం నందిగామ పోలీసు స్టేషన్ లో పోలీసులు నిర్బందించారు. అక్రమ అరెస్టు లు చేసి ఎండలో అంగన్వాడీ వర్కర్స్ ను పోలీసు స్టేషన్ లో ఉంచటం తో అంగన్వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కలెక్టరేట్ ముట్టడి కి వెళ్లుచున్న అంగన్వాడీ వర్కర్స్ పోలీసులు అరెస్టు చేసి సాయంత్రము 5 గంటల పాటు నిర్బంధము చేసి మంచి నీరు ఇవ్వకపోవడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు మంచి నీరు, బోజనం అందజేశారు.

**విలేఖరి పై ఎస్ఐ దౌర్జన్యము...**

అంగన్వాడీ వర్కర్స్ ఆందోళన ను కవరేజి చేస్తున్న విలేకరి శ్రీనివాసరావు ఆంధ్రజ్యోతి ను నెట్టుకుంటూ నందిగామ ఎస్ ఐ పండుదొర దుర్భాలాష ఆడటంతో జర్నలిస్టు సంఘాల నాయకులు ఆకుల వెంకట నారాయణ,శాఖమూరి మల్లికార్జున రావు, పాలడుగు సాంబశివరావు తదితరులు పోలీసు అధికారుల తీరును ఖండించారు. అంగన్వాడీ వర్కర్స్ కూడా మీడియా విలేఖరి పై ఎస్ఐ పండుదొర చేసిన దాడిని ఖండించారు. ఆందోళన కార్యక్రమాలు కవరేజి కి మీడియా కు ఆంక్షలు విదించవద్దని నినాదాలు చేశారు. పోలీసు వైఖరిని ఖండించారు. పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నందిగామ ఏసిపి జనార్ధన్ నాయుడు పోలీసు స్టేషన్ కు వచ్చి జర్నలిస్టు సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. ఎస్ఐ పండుదొర జర్నలిస్టు లకు క్షమాపణ చెప్పటంతో జర్నలిస్టు సంఘాల నాయకులు ఆందోళన విరమించారు.

# ఘనంగా నూతన ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్మాణ శంకుస్థాపన



నందిగామ, జనవరి 3, మేజర్ న్యూస్: పట్టణంలోని పాత బస్టాండ్ నందు గల ఆర్యవైశ్య విద్యార్థి వసతి గృహం జీర్ణావస్థకు చేరుకోవడంతో దానిని నేటి నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో కళ్యాణ మండపం నిర్మించాలని సంకల్పించడం జరిగిందని ట్రస్టు బాధ్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాది గోపు వెంకట శ్రవణ్ కుమార్ తెలిపారు. దానిలో భాగంగా నూతన ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి బుధవారం శంకుస్థాపన ముహూర్తం దైవజ్ఞులు నిర్ణయించిన ప్రకారం ఈ శంకుస్థాపన కార్యక్రమం చేశామని తెలిపారు. ఈ నిర్మాణానికి శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య విద్యార్థి వసతి గృహ సహిత కళ్యాణ మండపం ట్రస్ట్ అని నామకరణంతో రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య కుటుంబాల సమిష్టి సంకల్పంతో సం యుక్త ప్రయోజనాలతో కార్యరూపం దాల్చేందుకు అంకురార్పణ జరుగుతున్నదని దీనిలో ఆర్య వైశ్య సోదరులందరూ భాగస్వాములు అయ్యి ఈ కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని తెలిపారు . ముందుగా ఈ నిర్మాణంలో భాగంగా తమ వంతుగా తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గోపు వెంకటసుబ్బయ్య స్వరాజ్య లక్ష్మి గార్ల పేరుతో మా కుటుంబ సభ్యులు పబ్బతి అనురాధ గుప్తా..గోపు కిరణ్ కుమార్ ..గోపు వెంకట శ్రవణ్ కుమార్ ...లతో కలిసి 25 లక్షల రూపాయలు విరాళం ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఈ నిర్మాణంలో భాగం గా సభ్యులుగా చేరే వారికి పదివేల రూపాయల రుసుము గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సాంప్రదా య వస్త్రాలు ధరించి భారీగా పీటలపై దంపతులు కూర్చుని పూజా కార్యక్ర మం శుభప్రదంగా శోభాయమానంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ..వివిధ వ్యాపార ప్రము ఖులు ..అన్ని రాజకీయ పార్టీలకు చెం దిన ఆర్య వైశ్య నాయకులు ..మహిళలు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భారీ విరాళాన్ని ప్రకటించిన గోపు వెంకట శ్రవణ్ కుమార్ ను ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్యులు అభినందనలతో సత్కరించారు.

# నిరుద్యోగులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా




విజయవాడ రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో నిరుద్యోగులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని మ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు,సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. బుధవారం మొగల్రాజపురం తన ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో బోండా ఉమా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి ఏడాది జనవరి 1వ తారీఖు నాడు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, యువత విద్యార్థుల ఓట్లతో అధికారంలోకి వచ్చి వైసీపీ ప్రభుత్వం, అధికారాన్ని నాలుగున్నర సంవత్సరాలుగా అనుభవిస్తూ ఉన్నదే తప్ప, ఉపాధి,ఉద్యోగ అవకాశాలు యువతకు గాని,విద్యార్థులకు గాని కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిన జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 2 లక్షల 42,000 ఉద్యోగాలు భర్తీ చేయాలని ఉమా డిమాండ్ చేశారు.రేపు రాబోయే ఎన్నికలలో రాష్ట్ర భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకొని,యువత, విద్యార్థులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైనటువంటి తీర్పును ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారని, భావితరాలకు బంగారు భవిష్యత్తును కల్పించేటువంటి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, నవ్యాంధ్రప్రదేశ్ని పారిశ్రా మికంగా భారతదేశం లోనే కాక,ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొని వచ్చే బాధ్యతను, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని బోండా ఉమా హామీ ఇచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు అర్హత కలిగిన యువత ఉపాధి, ఉద్యోగాల కోసం లక్షలాదిమంది ప్రభుత్వం ఎప్పుడు హామీ ఇచ్చిన విధముగా, ప్రభుత్వం ఎప్పుడు జాబ్ క్యాలెండర్ను విడుదల చేసిందో వేయి కళ్ళతో ఎదురుచూ స్తున్నారని, ప్రతి ఏడాది ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జనవరి ఒకటో తేదీ నాడు జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని, విడుదల చేయ కుండా, ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల ను భర్తీ చేయ కుండా, యువతను ప్రధానంగా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి నిజస్వరూపాన్ని వెల్లడించడం జరిగిందని తెలిపారు.ఈ రాష్ట్రంలో ప్రతి ఏడాది ఇంజనీరింగ్ చదివిన వారు, మెడిసిన్ చదివిన వారు కానీ, డిగ్రీ పూర్తి చేసినవారు కానీ ఐదు లక్షల మంది పైబడి బాహ్య ప్రపంచంలోకి వస్తుంటే, ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో 20 లక్షల కు పైబడి నిరుద్యోగులు ఉపాధి, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న, ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా భర్తీ చేయలేనటువంటి చావచచ్చిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని విరుచుకుపడ్డారు. ప్రధానంగా పరిశ్రమలు రావడానికి అనువుగా నవ్యాంధ్రప్రదేశ్ లో అనేక జిల్లాలలో అవకాశం ఉన్న, సహజ సంపాదన భూమిని, కొండలను చివరకు నీటిని కూడా దిగమింగుతూ వ్యాపార దృక్పథంతో నడుస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఆస్తిని స్వాహా చేస్తున్నారే తప్ప, నూతన పరిశ్రమలను ఇక్కడకు తీసుకొని వచ్చి, తద్వారా స్థానికంగా ఉన్న, రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించడంలో ఎటువంటి చొరలను చూపలేదని, ఈ నాలుగున్నర సంవత్సరాల పాలనను పరిశీలిస్తే అర్థమవుతుందని, రాబోవు ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నారా చంద్రబాబునాయుడు విజయంతో ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తీసుకొని వచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతామని, రానున్న ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీకి తోడుగా నిలవాలని బోండా ఉమా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, గార్లపాటి విజయ్ కుమార్,అలా తారకరామారావు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీల్లో 90శాతం నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే



గుడివాడ, మేజర్ న్యూస్: ప్రజలకిచ్చిన హామీల్లో 90శాతం నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. గుడివాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ సామాజిక పెన్షన్స్ పెంపుదల ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ నెలలో కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి ఎంపీపీ తోపాటు, జెడ్పీటీసీ సభ్యులు గోళ్ల రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, ఎంపీటీసీలు, సర్పంచులు పింఛన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శశిభూషన్, ఎంపీడీవో వెంకట రమణ, ఈవోపీఆర్డీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే కి జై భీమ్ శ్రీనివాస్ నివాళులు



నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్: మహిళా హక్కుల తొలి గొంతుక సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. జై భీమ్ శ్రీనివాస్ తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు నందిగామ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన నికార్సైన స్త్రీవాది, కట్టుబాట్లను, సాంప్రదాయాలను ధిక్కరించి తమ హక్కులకై మహిళలు నినదించేలా స్ఫూర్తినిచ్చిన సంఘ సంస్కర్త, ఆకలిగొన్న వారి కడుపునింపిన అన్నపూర్ణ, అణగారిన వర్గాల గుండెఘోషకు గొంతకనిచ్చిన ధీశాలి..సావిత్రీ బాయి పూలే. నేడు (జనవరి 3) ఆమె 193వ జయంతి. ఈ సందర్భంగా ఆమె జీవన ప్రయాణపు విశేషాలను తెలుసుకుందాం. మహారాష్ట్రలోని ప్రస్తుత సతారా జిల్లా నైగావ్ పట్టణంలో 1831, జనవరి 3న ఓ సాధారణ రైతు కుటు ంబంలో సావిత్రి బాయి జన్మించారు. ఆమె తల్లిదండ్రుల పేర్లు ఖండోజి నెవెషే పాటిల్, లక్ష్మీ. నాటి సంప్రదాయం కారణంగా 12 ఏళ్లకే సామాజిక కార్యక ర్తగా పనిచేస్తున్న జ్యోతిరావు పూలేతో ఆమె వివాహం జరిగింది. ఆమెకు చదు వు పట్ల ఉన్న ఆసక్తిని తెలుసుకున్న జ్యోతిరావు పూలె స్వయంగా అక్షరాలు అన్నారు.

# ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న 47 లక్షల, 41వేల నగదు స్వాధీనం



గుడివాడ, మేజర్ న్యూస్: ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న 47లక్షల, 41వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడివాడ పెదఎరుకపాడు వంతెనవద్ద 2టౌన్ పోలీసులు బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న 47 లక్షల, 41వేల నగదును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కనీస పత్రాలు కూడా లేకుండా భారీ మొత్తంలో నగదు రవాణాను తనిఖీల్లో గుర్తించామని, తాము స్వాధీనం చేసుకున్న నగదును గుడివాడ తాసిల్దార్ కు అప్పగించినట్లు సీఐ తులసీదర్ తెలియజేశారు.

## నారా లోకేష్ స్ఫూర్తితో బడ్డీ కొట్టు వితరణ



మంగళగిరి, మేజర్ న్యూస్: ఎంటిఎంసి నగర పాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్ ఆర్థిక సహాకారం తో చిరు వ్యాపారి చింతల వెంకట రత్తమ్మ కి బడ్డీ కొట్టును బుధవారం అందచేశారు. తమ జీవనోపాదికి తోడ్పాటు నందించిన నారా లోకేష్ కి, జవ్వాది కిరణ్ చంద్ కి,తెలుగుదేశం పార్టీ నాయకులకు వెంకట రత్తమ్మ కుటుంబం ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, మినీగల వెంకటేష్, కంచర్ల బద్రి, మొగల్ లాలా బెగ్, జాలాది సందీప్, మొగల్ నాగుల్ మీరా, బుర్ర ధనరాజ్, చింతల ప్రమీల, కట్టా దుర్గారావు, కంచర్ల బుల్లబ్బాయ్ గుడిమెట్ల మల్లీ ,షేక్ అరిఫ్, శ్రీను, మస్తాన్ వలి, షేక్ మౌలాలి,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి



మంగళగిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ , పట్టణ జాయింట్ సెక్రెటరీ ఎనుముల నరసింహారావు, కాట్రు ధనంజయ్ రూరల్ అధ్యక్షులు ఆల సాంబయ్య, గుంటూరు నగర అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్, టిడ్కో హౌసెస్ సుబ్బారావు, ఇసునూరి నగేష్ జంజనం వర ప్రసాదు మాదు వెంకటేశ్వరరావు, మరియు మహిళా నాయకులు దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ, పట్టణ అధ్యక్షురాలు గొడ్డెలగల జయలక్ష్మి, కాసిన శాంతకుమారి, కే వెంకటేశ్వరమ్మ, జ్యోతి తదితరులు పాల్గోన్నారు.

## సావిత్రి భాయ్ పూలే జయంతి



గుంటూరు మేజర్ న్యూస్: వారి ఆధ్వర్యంలో ఉదయం అమ్మ సావిత్రి భాయ్ 193 వ జయంతి వేడుకలను రాజా గారి తోటలోని సాంఘీక సంక్షేమ,వెనుక బడిన తరగతుల హాస్టల్లో నిర్వహించటం జరిగింది. 223 పిల్లలకు అవగాహన కలిపించటం జరిగింది. ఈ కార్యక్రమం లో %ణదీ=జ% ట్రైనింగ్ కో ఆర్డినేటర్ హేమలత, ఏరియా కో ఆర్డినేటర్ రవితేజ, నిర్మల, కో ఆపరేటివ్ సూపర్వైజర్ రమేష్, హాస్టల్ ఇంఛార్జి లీలా భాయ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం palakaluru ZPH హైస్కూల్లో అమ్మ సావిత్రి భాయ్ 193 వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. 150 మంది పిల్లలకు సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలు, ఆమె ఎదుర్కొన్న సవాల్ గురించి అవగాహన కలిపించటం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్స్ కి చిన్న చిన్న పాటల పోటీలు పెట్టీ పెన్స్ గిఫ్ట్స్. ఇవ్వడము జరిగింది. scool principal మరియు స్కూల్ స్టాఫ్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వైసిపి పాలనలో బీసీలకు రక్షణ కరవు.. పాతర్ల రమేష్

తాడేపల్లి మేజర్ న్యూస్ : వైసిపి పాలనలో బీసీలకు రక్షణ కరువైందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆరోపించారు. గత ఎన్నికల్లో బీసీల ఓట్లు దండుకొని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏరు దాటాక తప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని పాతర్ల విమర్శించారు. బీసీలకు మాయమాటలు చెప్పి హామీలు అమలు పరచక జగన్ నమ్మించి మోసం చేశారని విమర్శించారు. బుధవారం ఆయన తాడేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. జగన్ రెడ్డి బీసీల వెన్ను విరుస్తున్నాడని పాతర్ల విమర్శించారు. 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఆదరణ లాంటి 30 కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారని, చివరకు బీసీల రిజర్వేషన్లు తగ్గించి 16800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని ఆరోపించారు. 70 వేలకు పైగా బీసీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని ఆయన అన్నారు. బీసీలకు చెందిన లక్షలాది ఎకరాలు కబ్జాలకు గురి అవుతున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. సీనియారిటీ ఉన్నప్పటికీ బీసీలకు చెందిన వారిని కీలక పదవులలో నియమించడం లేదన్నారు. ఇది బీసీల వ్యతిరేక ప్రభుత్వమని పాతర్ల మండిపడ్డారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాన్ని సర్కార్ పాడు చేసింది అన్నారు .నాసిరకం మద్యం వలన 30000 మంది



ప్రాణాలు పోయాయని వారి మాంగల్యాలు తెంచారని అందులో బీసీలే అత్యధికులని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం బీసీల పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ఏపీలోని 16 యూనివర్సిటీలలో ఒక్కరినే బీసీ వ్యక్తిని విసిగా నియమించారని, మిగిలిన 15 యూనివర్సిటీలలో తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించారని ఆయన విమర్శించారు. ఇదేనా బీసీలకు చేస్తున్న న్యాయం అని ప్రశ్నించారు. 90 శాతం మందిని తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారినే నియమించారని చివరకు సలహాదారుల్లో సైతం ఒక్క బీసీ కు చెందిన వారు లేర%శీ%టే బీసీలపై ముఖ్యమంత్రికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. టిడిపికి చెందిన బీసీ నేతలు కింజరపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర, ఇంకా పలువురు బీసీ నేతలపై ఈ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి ,నిర్బంధాలకు గురిచేసిందని ఆరోపించారు. ఇంకో దారుణమైన విషయం ఏమిటంటే వైసిపి పాలనలో వివిధ ప్రాంతాలు, జిల్లాలలో 74 మంది బీసీ నేతలు దారుణ హత్యకు గురయ్యారని పాతర్ల ఆవేదన వ్యక్తం చేశారు. మాచర్ల నియోజకవర్గానికి చెందిన తోట చంద్రయ్య అనే వ్యక్తిని వైసీపీ గుండాలు దారుణంగా నరికి హత్య చేశారన్నారు. కృష్ణాజిల్లా కొండూరు మండలంలోని పాలకొల్లు సోమయ్య అనే వ్యక్తిని, గుంటూరు జిల్లా జంగమేశ్వరుని గ్రామానికి చెందిన ఆరుద్ర కోటయ్య యాదవ్ను హత్య చేశారని, ఇంకా ఏపీలోని పలు జిల్లాలలో బీసీలను దారుణంగా హత్య చేశారన్నారు. బీసీల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు. వైసిపి వారికి ఇంకా రక్త దాహం తీరలేదా? ఎంత మంది బీసీల ప్రాణాలు తీస్తారు అని పాతర్ల ప్రశ్నించారు. ఆన్నారు. అన్న ఎన్టీఆర్ పాలనలో, చంద్రబాబు పాలనలో బీసీలకు అనేక ఉన్నత పదవులు కల్పించారని గుర్తు చేశారు .రాబోయే ఎన్నికలలో బీసీలు తమ సత్తా చాటుతారని ఓటు అనే ఆయుధంతో వైసీపీని తరిమికొట్టాలని పాతర్ల పిలుపునిచ్చారు.

## గుంటూరు సి ఐ డి విచారణకు హాజరైన కొలికపూడి శ్రీనివాస్ రావు

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారీగా హాజరైన సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాలు ,యువజన విద్యార్థి సంఘాలు ,వివిధ రాజకీయ పార్టీల నేతలు సిఐడి అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ RGV ఖబడ్దార్ అంటూ నినాదాలతో మారుమోగిన మెడికల్ కాలజి రోడ్డు కొలికపూడితో పాటు అడ్వొకేట్ లక్ష్మి నారాయణ , యువజన నాయకుడు రావిపాటి సాయి కృష్ణ లను అనుమతించిన సిఐడి . ఆర్నేష్ కుమార్ %జం%. బీహార్ కోర్ట్ తీర్పు ప్రకారం అడ్వొకేట్ సమక్షము లో విచారించాలని విచారణ ఘట్టాన్ని వీడియో చిత్రీకరణ చేయాలనీ పట్టుబట్టిన రావిపాటి సాయి కృష్ణ. సాయంత్రం 5 గంటలకల్లా కల్లా విడుదల చేయకపోవటంతో ఆందోళన ఆందోళనకు దిగిన తెలుగుయువత అమరావతి పరిరక్షణ యువజన నేతలు ,కొలికపూడి మద్దతు దారులు, వివిధ సంఘాల నేతలు. హైకోర్టు అడ్వకేట్ వలివేటి లక్ష్మి నారాయణ,అడ్వకేట్ గోపి గార్లు సమక్షంలో



జరుగుతున్న విచారణ సాయంత్రం 6 గంటలు గడుస్తున్నా కోర్టు గైడ్ లైన్స్ కు విరుద్ధంగా వ్యవహరించటం ఏంటని సి ఐ డి తీరుపైన అసహనం వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు. ఉదయం కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు ,కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్ రావు,కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్,మాజి జడ్పీటీసీ గుంటుపల్లి సాంబశివరావు ,బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్,కార్మిక సంగం నాయకులు పుల్లా సుందరం బాబు,దొంతా నాగ గౌడ్,మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కే ఎమ్ హుస్సేన్ ,రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి పేరం అనిత ,మహిళ నేత గడ్డిపాటి సీతారత్నం, సామజిక కార్యకర్త నేతలు షేక్ జిలాని, నిస్సంకర అమర్నాద్ ,కొలికపూడి బుజ్జి, మన్నెం శ్రీనివాస్ రావు షేక్ ఫర్వేజ్, టిడిపి నేతలు సుభాని, తరుణ్, కొల్లా నాగుల్, తెలుగు యువత నాయకులు శొంఠినేని అనిల్, శేషాద్రి సాంబశివరావు, శ్రీపతి రాంబాబు, పొత్తూరి వెంకటేశ్వరావు, ఉపేంద్ర, కుమార్ బాబు, నవీన్, రాజేష్ తథితరులు పాల్గున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ జయంతి వేడుకలు



గుంటూరు మేజర్ న్యూస్: సావిత్రిబాయి పూలే గారి 193వ జయంతి సభ స్థానిక యానాది కాలనీ స్కూల్ సెంటర్ నందు కాకుమాను వారి తోట ఐదో లైన్ గుంటూరు నందు, సావిత్రిబాయి పూలే గారి జయంతి సభ ఘనంగా జరిగింది, ఈ సభకు జూపూడి శ్రీనివాసరావు అధ్యక్ష వహించుగా, జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు పేద వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే గారని భారతదేశానికి మొట్టమొదటి టీచర్ గాను పేద వర్గాల కోసం స్కూలు స్థాపించి మహాత్మ జ్యోతిరావు పూలే గారి సహకారంతో పేదలకు విద్యను అందించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే గారిని భారత దేశంలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే సీరియల్ భారతదేశ వ్యాప్తంగా ప్రచారం జరిగింది, సావిత్రిబాయి పూలే పేరు మీద భారతీయ 200 రూపాయల స్టాంప్ ఒకటి విడుదల చేయటం జరిగింది, సావిత్రిబాయి పూలే ఆశయాలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు బహుజనులు రజకులు ప్రజల్లోకి తీసుకెళ్లి చదువుకున్న ప్రాముఖ్యత గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని జూపూడి శ్రీనివాసరావు తెలిపారు, బహుజన్ మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ గారు మాట్లాడుతూ బ్రాహ్మణ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఆనాడు ఉన్న పీష్వారాజ్యం అట్టడుగును ఉన్నటువంటి ప్రజానీకానికి చదువు లేకుండా జ్ఞానం లేకుండా ఎటువంటి హక్కులు లేకుండా ఉన్న ఆ రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే అందరికీ చదువు చెప్పి వితంతువుల కు ఆశ్రమాలు ఏర్పాటుచేసి ఎంతో గొప్ప సేవ చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ కి స్ఫూర్తిగా నిలిచి నందున దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరూ కొనియాడుతున్నారు, అందరూ వారి స్ఫూర్తితో నడవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా రజక జనసేవ సంఘం నాయకులు వట్టికూటి సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి మక్కిన రాజు మహిళా కార్యదర్శి పెనుమాక రమాదేవి ధనుశ్రీ అన్నదాన సత్రం డైరెక్టర్ రాచకొండ దర్గా సహకార బ్యాంకు డైరెక్టర్ నూతలపాటి రామారావు కొల్లూరు బాబు గంటా ప్రభుదాసు నాదెళ్ల బ్రహ్మయ్య జాను బాబు పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొని సావిత్రిబాయి పూలే గారికి ఘన నివాళులర్పించడం జరిగింది,

# ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : బాలికల విద్యకోసం జీవితాన్ని అర్పించిన తోలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా సమితి సభ్యురాలు అంగలకుదురు దుర్గాభవాని పేర్కొన్నారు. స్థానిక డి వి సి కాలనీ లో బుధవారం ఏర్పాటు చేసిన సావిత్రీ భాయ్ జయంతి వేడుక కు విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతు మహారాష్ట్రలో సతారా జిల్లా నాయాఘర్అనెగ్రామములో1831జనవరి3నజన్మిం చారని,చిన్నతనంలోనే సామాజిక అణిచివేత ను ఎదుర్కొన్నా రని,తొమ్మిదవ ఏటనే 13సం. ల వయస్సు గల జ్యోతీ రావు పూలే తొ వివాహం జరిగిన దని అన్నారు. సంఘసంస్కర్త అయిన జ్యోతిరావు పూలే తో కలిసి 18వ శతాబ్దంలోనే కుల వ్యవస్థ పై సమూలంగా పోరాటం చేశారు అన్నారు కులాంతర వివాహాలు ప్రోత్సహించి ఆ విధంగా పెళ్లి చేసుకున్న దంపతులకు ఆశ్చర్యం కల్పించారన్నారు .అంటరానితనం విస్తృతంగా ఉన్న రోజులు చదువు కు ఆడపిల్లలు నిషిద్ధం అన్న సామాజిక పరిస్థితులు ప్రభుత్వ టీచర్లకు ఇంగ్లీష్ వచ్చి ఉండాలన్న నిబంధన బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిందని, వీటన్నిటిని అధిగమించి భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 1848లో బ్రిటిష్ వారితో మిషనరీ సంబంధం లేని తొలి పాఠశాలను స్వయంగా స్థాపించి బాలికలకు ఉచిత విద్యకు కంకణం కట్టుకున్న సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు మహిళల సమాన హక్కుల సాధన కోసం తాను ఎంచుకున్న మార్గంలో ఎన్నో చీదరింపులు అవమానాలు ఎదురైనా దీక్షతో ప్రతిఘటిస్తూ సావిత్రిబాయి ముందుకు సాగారు విద్య ద్వారా విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించడానికి ఆమె ప్రోత్సహించేవారు ప్రజల్లో మూఢనమ్మకాలకు మద్యం సేవించడానికి గొడవలు జరగడానికి ముఖ్య కారణం విద్య లేకపోవడం ఏనని మహిళలకు విద్యను బోధిస్తే ఇంటెల్లిపాది విద్యావంతులవుతారని బలంగా నమ్మిన మహిళ సావిత్రిబాయి పూలే అన్నారు సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి ఆదర్శవంతురాలని అన్నారు సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధి సోకినవారికి సేవ చేస్తూ అదే ప్లేగు వ్యాధితో 1897 మార్చి 10వ తేదీన మరణించారన్నారు ఆమె భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు లక్ష్మి ఆశ సామ్రాజ్యం సుగుణ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సామాజిక మార్పుకు శ్రీకారం

మంగళగిరి, మేజర్ న్యూస్: విద్య ద్వారానే సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టబడుతుందని, 175 ఏళ్ల క్రితమే విద్యకు దూరం కాబడ్డ దళితులు, బడుగు బలహీన వర్గాల బిడ్డలకు జ్ఞాన సముపార్జన కోసం, తన భర్త మహాత్మ జ్యోతిబా పూలే సహకారంతో, ఎన్నో పాఠశాలలను చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నెలకొల్పి, స్వయంగా తానే విద్యార్థులకు బోధించేవారని, సోషల్ జస్టిస్ ఫోరం చైర్మన్ ఎర్రాకుల తులసి రామ్ యాదవ్ అన్నారు. బుధవారం మంగళగిరిలోని వై. టి. ఆర్. ట్రస్ట్ భవన్లోని ఫోరం కార్యాలయంలో జరిగిన సావిత్రిబాయి పూలే 193వ జయంతి సభలో మాట్లాడుతూ 1831, జనవరి 3న, దక్షిణ మహారాష్ట్ర, సతారా జిల్లా, నయాగావ్ అనే చిన్న పల్లెటూరులో జన్మించిన సావిత్రి స్త్రీ విద్యను ప్రోత్సహించిన గొప్ప ఆదర్శ విప్లవ చైతన్య మూర్తిగా ఆమెను అభివర్ణించారు. చిన్నవయసులోనే బాల్య వివాహం జరిగినప్పటికీ భర్త పూలే సహకారంతో చదువుకొని,1848లోనే బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి, తొలి భారతీయ ఉపాధ్యాయనిగా ఖ్యాతి గడించారన్నారు. ఆనాడు దళితులు, బడుగుల పిల్లలకు ముఖ్యంగా, బాలికలకు విద్య నిరాకరించబడ్డ కాలంలో, వారికి విద్యను బోధిస్తున్నది అన్న కారణంతో, కొందరు పెత్తందారీ మనువాద గూండాలు ఆమెపై పేడ, పెంట, బురద నీళ్లు జల్లే వారని, అందుకే ముందు జాగ్రత్తగా సావిత్రిబాయి పూలే అదనంగా ఓ చీర జాకెట్ తన సంచిలో ఉంచుకొని, పాఠశాలలో మార్చుకొని,పిల్లలకు పాఠాలు బోధించే వారన్నారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న ఆ దంపతులు వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారన్నారు. స్త్రీల కోసం ఎన్నో ఆశ్రమాలు, విద్యాలయాలు, గ్రంథాలయాలు నెలకొల్పారన్నారు. బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన కుమారుని దత్తత తీసుకొని, డాక్టర్ను చేసిన ఘనత వారిదన్నారు. తాము స్థాపించిన" సత్య శోధక్ సమాజ్" ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, పూణేలో వచ్చిన ప్లేగు వ్యాధి బాధితులకు సేవ చేస్తూ, ఆ వ్యాధి సోకి, 1897 మార్చి 10న అమరులయ్యారన్నారు. ఆరు పుస్తకాలు, వందలాది ఉపన్యాసాలు ఇచ్చి, సమాజ చైతన్యానికి అహరహం కృషి చేసిన సావిత్రిబాయి పూలే చిరస్మరణీయులన్నారు. సభానంతరం పలువురు ఉపాధ్యాయినులను సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ జనరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ దానా గౌడ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# నారా లోకేష్ సహకారంతో నాయి బ్రాహ్మణులకు 5 సెలూన్ చైర్లు అందచేత



తాడేపల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నాయి బ్రాహ్మణులకు 5 సెలూన్ కుర్చీలు అందజేశారు. చీపురుపల్లి శ్యాం కుమార్, తెంపర్ల నాగేశ్వరరావు,కోరుకొండ పత్రా చైతన్య,యలగాటి వెంకట రమేష్, పాతూరు నాగబాబు, తమకు సెలూన్ చైర్లు కావాలని నారా లోకేష్ కి అర్జీ రూపంలో పెట్టుకోగా బుధవారం టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు చేతుల మీదగా అందజేశారు. అడిగిన వెంటనే తమకు సెలూన్ చైర్ లు అందజేసిన నారా లోకేష్ కి నాయి బ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ధారా దాసు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్, రాష్ట్ర టిఎన్టియుసి అధికార ప్రతినిధి అద్దంకి మురళి, సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డి,మాజీ కౌన్సిల ర్లు ఇట్టా భాస్కర్,కేళి వెంకటేశ్వరరావు, మున్నంగి సంజీవరెడ్డి, భాస్కర్ రావు, శంకరరావు,చాంద్ బాషా, నాగుల్ మీరా, పోతాబత్తిన శ్రీను,చిన్నదుం గ్గరావు, ఇలియాజ్, ఇస్మాయిల్, పృధ్విరా జ్, లక్ష్మణరావు, చిలకలపూడి రాంబాబు, రేఖా గణేష్ రావు,ఉత్తంటే ధనుష్, తిరుపతిరావు, యశోద, కంభం సాయి చంద్,ఉద్దంటి ధనుజ్, శ్రీనివాస్ మాస్టర్, జి. నాగేశ్వరరావు, షేక్ అమీర్, దర్శి హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నగరం లోని సిపిఐ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర 13వ మహాసభ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13 వ మహాసభలను మంగళగిరి నగరంలో శ్రీ మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపం నందు జనవరి 20, 21, తేదీలలో జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆహ్వాన కమిటీ నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభ కరపత్రాలను ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు, మంగళగిరి చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తూరి మోహనరావు, మంగళగిరి వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘం అధ్యక్షులు (ఉప ప్రధాన కార్యదర్శి) పెండెం శివరామకృష్ణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి (ఆహ్వాన సంఘం కోశాధికారి) చిన్ని తిరుపతయ్య, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా హేమ సుందర రావు, గోల్డ్ స్మిత్ కాటా బత్తుల శేషగిరి, గుంటూరు జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వర రావు, ఆహ్వాన సంఘం కార్యదర్శులు, మంగళగిరి చేనేత వస్త్రా ఉత్పత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి రావెల శివ సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, కమిటీ సభ్యులు చేనేత కార్మిక సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల గిరి, దొడ్డి ఈశ్వరరావు, బండి నాగేంద్రరావు, గంజి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర 13వ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు మద్దతుగా జనసేన భారీ ర్యాలీ



గుంటూరు, మేజర్ న్యూస్: పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు మద్దతుగా జనసేన భారీ ర్యాలీ, అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. తన నియంతృత్వ పాలనతో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమేసే రోజులు ఎంతో దూరంలో లేవని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడటం తగదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా బుధవారం జనసేన పార్టీ శ్రేణులు భారీ పాదయాత్ర నిర్వహించారు. కార్మికులతో కలిసి బీ ఆర్ స్టేడియం దగ్గర నుంచి నగరపాలక సంస్థ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ కార్మికుల కన్నీళ్ళు రాష్ట్ర శ్రేయస్సుకు మంచిది కాదన్నారు. కార్మికులు గొంతెమ్మ కోర్కెలేమి కోరడం లేదని ప్రతిపక్ష నేతగా ఆనాడు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలనే ఈనాడు నెరవేర్చమం టున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలనే నెరవేర్చమంటే పాలకులకు ఎక్కడ లేని కోపం వస్తుందన్నారు. రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు సోమి శంకరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేసే పనికి లక్ష రూపాయలు ఇచ్చినా తక్కువే అంటూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. మాకు లక్ష వద్దని మేము చేసే కష్టానికి తగిన భత్యాన్ని ఇమ్మంటున్నామన్నారు. కార్మికుల కాళ్ల కడిగినా వారి రుణం తీర్చుకోలేమంటూ వైసీపీ నేతలు చెబుతూనే వారి జీవితాలను కన్నీళ్లమయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకూ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ సమ్మె కారణంగా నగరం అంతా ఇప్పటికే దుర్గంధమయంగా మారిందన్నారు, పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రజలు అనారోగ్యం పాలయితే దానికి పాలకులే బాధ్యత వహించాలన్నారు. కార్మికులకు అండగా జనసేన పోరాడుతుందన్నారు, కార్యక్రమంలో రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్, కార్పొరేటర్ లక్ష్మీ దుర్గ, యర్రంశెట్టి రాజేష్, జనసేన నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వీరమహిళలు, టీడీపీ అనుబంధ సంస్థ టీ యన్ టీ యు సీ సభ్యులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

పొన్నూరు మేజర్ న్యూస్ : సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పొన్నూరులో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముదిరాజ్ ఐక్య మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మాకాని రమేష్ అధ్యక్షత వహించి ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాకాని రమేష్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో మహిళ అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి మహిళ విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహోన్నత మూర్తి సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు. ఆమె చేసిన సేవలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే చేసిన సేవలను కొనియాడారు .రాష్ట్ర మాల మహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు షేక్ మహమ్మద్, మాజీ కౌన్సిలర్ మూకిరి అనిల కుమారి, బిజెపి నాయకులు ఆరే వెంకట్రావు, జీతం రవి యాదవ్,సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు, పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తోట రాంబాబు పాల్గొన్నారు.



## షర్మిల వెంట కాంగ్రెస్ లోకి వెళుతా : ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీలో నుండి వచ్చిన నేను తిరిగి వైఎస్ షర్మిల చేరిన తర వాత ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరతా నని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నా రు. బుధవారం ఉదయం మంగళగిరి తన కార్యాల యంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని స్పష్టం చేశారు. వైసిపిలో ఎక్కడ విఫలం అయ్యామో అ విషయాలు తెలియచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజధాని అమరావతిలో వాలంటీర్ ల్యాండ్ పూలింగ్ అని బలవంతపు భూ సేకరణను వ్యతిరేకించామని అన్నారు. సీఎం జగన్ వద్దకు రైతులను తీసుకువెళ్లి బలవంతపు భూ సేకరణ నోటిఫికేషన్ తొలగించాలని కోరిన నాలుగునెల్ల కాలంలో చేయలేదని బాధకరమన్నారు. ఎపిలో టిడిపి, కాంగ్రెస్ పార్టీ కలుస్తాయి అనే నేను భావించటం లేదన్నారు.

## జగన్ అన్నను సీఎంగా చూడాలి - బలసాని



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: జగన్ అన్నను మరలా సీఎం గా చూడాలి అంటే వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ప్రతిపాదు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు. జాతీయ రహదారి సమీపంలోని నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో బుధవారం గుంటూరు రూరల్ మండలం గ్రామాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు, గుంటూరు రూరల్ మండల అధ్యక్షులు పద్మావతి అంజిరెడ్డి, మిర్చి యార్డ్ డైరెక్టర్ ఇంద్ర, జగన్ (మల్లవరం), కేశం బాజీ (ఓబుల నాయుడుపాలెం), మాధవరావు (గొర్లవారిపాలెం), తదితరులు పాల్గొన్నారు.

## కేవలం రూ.149 నుంచి కేఎఫ్‌సి లంచ్ స్పెషల్స్




విజయవాడ: మేజర్ న్యూస్ : కేఎఫ్‌సి లంచ్ స్పెషల్స్ భోజనాల శ్రేణి కేవలం రూ.149తో ప్రారంభమవుతుంది. లాంగర్ బర్గర్లు, రోల్స్, రైస్ బౌల్జ్‌తో పాటు ఐకానిక్ హాట్, క్రిస్పీ చికెన్, పెరి పెరి చికెన్ స్ట్రిప్స్, ఫ్రైస్‌తో పాటు రిఫ్రెషింగ్ డ్రింక్స్‌తో పాటు వివిధ రకాల భోజనాలను ఎంచుకోవచ్చు. కేఎఫ్‌సి లంచ్ స్పెషల్స్ అన్ని కేఎఫ్‌సి రెస్టారెంట్లలో ఉదయం 11:00 నుంచి సాయంత్రం 4:00 వరకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిబాయి పూలే సతీమణి మరియు మొట్టమొ దటి మహిళా ఉపాధ్యాయిని కులమత బేధాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలను ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పొన్నూరు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, నియోజకవర్గ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఫ్లోర్ లీడర్ మాదాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్, చలంశెట్టి సీతారామయ్య, ఆరె వరప్రసాదరావు, సంజు సోహెల్, బాజీ సాహెబ్, సిలార్ భాష, హుస్సేన్, ఇస్మాయిల్, లాడెన్, సుభాని తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐ అండ్ పిఆర్ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన "పెన్"



విజయవాడ, మేజర్ న్యూస్ : సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మ విజయ్ కుమార్ రెడ్డికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (పెన్) నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం "పెన్" జాతీయ సంఘ నాయకులు బదే ప్రభాకర్, రాష్ట్ర సంఘ నాయకులు టివి రంగారావు, బద్దం సుమలత కమిషనర్ కార్యాలయంలో విజయ్ కుమార్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి సంఘ జ్ఞాపికను బహూకరించారు. నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ టి. కస్తూరి లకు సంఘ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్స్ శ్రీనివాసరా వు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఐడి విచారణకు హాజరైన కొలికపూడి - పోలీసుల భారీ బందోబస్తు




గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ పరిరక్షణ సమితి నాయకులు కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం గుంటూరులోని సిఐడి కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. ఇటీవల కొలికపూడి శ్రీనివాసరావు ఓ టీవీ ఛానల్‌లో చర్చా కార్యక్రమం నిర్వహించగా అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంకర్ అడిగిన ప్రశ్నలకు కొలికపూడి సమాధానాలు చెప్తూ 'రామ్గోపాల్ వర్మ తల నరికి తెస్తే కోటి రూపాయలు ఇస్తా' అంటూ ఛాలెంజ్ చేశారు. దీంతో కొలికపూడి వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారా యి. కొలికపూడి వ్యాఖ్యలపై స్పందించిన రామ్‌గోపాల్ వర్మ ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేశారు. కొలికపూడి వల్ల నాకు ప్రాణ భయం ఉందని వెంటనే వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఏపీ సీఐడీ... రాంగోపాల్ వర్మ ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో శ్రీనివాసరావును అరెస్ట్ చేసేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఏపీ సీఐడీ అధికారులు హైదరాబాద్లోని కొలికపూడి ఇంటికి వెళ్లారు. ఆయన ఇంట్లో లేకపోవడంతో కొలికపూడి భార్యను ఆఫీసు నుంచి ఇంటికి రావాలని కోరారు. కొలికపూడి ఇంటి వద్ద సీఐడీ అధికారులు ప్రవర్తించిన తీరు తీవ్ర దుమారం రేపింది. ఇంట్లో కొలికపూడి ఆయన సతీమణి ఇందుబాటులో లేకపోవడంతో ఇంట్లో ఉన్న ఆరేళ్ల పాపకు నోటీసులు ఇస్తామనడం చర్చనీయాంశంగా మారింది. ఆ తరువాత సీఐడీ అధికారులు కొలికపూడి శ్రీనివాసరావు సతీమణి మాధవికి నోటీసులు అందజేసి వచ్చే నెల 3వ తేదీన గుంటూరు సీఐడీ కార్యాలయంలో హాజరుకావాలంటూ నోటీసులో పేర్కొన్నారు. యువతను తప్పుదోవ పట్టించే విధంగా రామగోపాల్ వర్మ వ్యూహం సినిమాను చిత్రీకరించారని ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి నేత కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించారు. వర్మ మీద చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని సీఐడీ ఇచ్చిన నోటీసుల మేరకు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్లో ఒక ప్రైవేట్ చానల్లో వ్యాఖ్యలు చేస్తే ఏ మాత్రం సంబంధంలేని ఏపీ సీఐడీ నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. చట్టం మీద ఉన్న గౌరవంతో మాత్రమే ఈరోజు విచారణకు హాజరైనట్లు తెలిపారు. ఈ నెల 8న మరొకసారి విచారణకు హాజరుకావాలని సిఐడి అధికారులు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అధిక సంఖ్యలో సిఐడి కార్యాలయం వద్దకు తరలివచ్చారు.

## అట్టడుగు కులాలకు విద్యనందించిన సావిత్రిబాయి పూలే



గుంటూరు, మేజర్ న్యూస్ : అట్టడుగు కులాలకు విద్యన%శీ%దించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ప్రోగ్రెసివ్ ఫోరం నాయకురాలు సంగిరెడ్డి వాణి పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో విముక్తి చిరుతల కక్షి(వి.సి.కె.) పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సభ జరిగింది. ఈ సభకు వి సి కె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కే.జయసుధ అధ్యక్షత వహించారు. సభలో తొలుత సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ అంటరానితనం వేళ్ళూనుకున్న మన సమాజంలో మొట్ట మొదటిగా అంటరాని కులాలకు విద్యన%శీ%దజేసిన ఘనత సావిత్రిబాయి పూలేదేనన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర నాయకులు సంగిరెడ్డి హనుమంత రెడ్డి, సమాచార హక్కు చట్టం మహిళా విభాగం రాష్ట్ర సమన్వయకర్త పరిమి ప్రశాంతి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వేంపాటి విజయలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ నామతోటి ఉదయ శంకర్, భీమ్ సేనా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం, కాంతారావు, రమణయ్య, ఆవుల వీర శేఖర యాదవ్, దేవళ్ల వెంకట్ లు పాల్గొన్నారు.